క్లుప్తంగా

అభివృద్ధి పనుల పరిశీలన



వర్మికంపోస్ట్ షెడ్డును పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ

జమ్మికుంట: మండలంలోని గండ్రపల్లి గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీరాజ్‌శాఖ డిప్యూటీకమిషనర్ జాన్ వెస్లీ శుక్రవారం సందర్శించారు. పంచాయతీ పరిధిలో చేసిన అభివృద్ధి పనులు, సౌకర్యాలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హుజూరాబాద్, కరీంనగర్ డీఎల్‌పీవోలు శ్రీనివాస్, రాంబాబు, ఎంపీడీవో భీమేశ్, ఎంపీవో సతీశ్‌కుమార్, ఏపీవో లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి ఝాన్సీరాణి సిబ్బంది పాల్గొన్నారు.

గానకోకిల పురస్కారం



పురస్కారం అందుకుంటున్న భరత్

జమ్మికుంట: కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఉద్యమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సపంత్ సంస్థ ఆవిర్భావం సందర్భంగా జమ్మికుంటకు చెందిన ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామంచ భరత్‌కు ఉద్యమ గానకోకిల పురస్కారం శుక్రవారం ప్రదానం చేశారు. ఈసందర్భంగా రామంచ భరత్ మాట్లాడుతూ.. ఉద్యమ గాన కోకిల పురస్కారం అందజేసి, సత్కరించిన ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయం చేయాలని వినతి

చొప్పదండి: తన కుమారుడిని మేడారం సమ్మక్క దేవస్థానానికి తీసుకెళ్లిన స్నేహితులు పాతకక్షలతో చంపేసి, పోలీసుల సహకారంతో రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు చిత్రీకరిస్తున్నారని చొప్పదండి పట్టణానికి చెందిన మంద నీరజ హైదరాబాద్‌లోని పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. జనవరిలో సంఘటన జరిగిందని, ఫోన్‌లోని మెమోరీ కార్డులో డాటా డిలీట్ చేశారని, కేసు కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కుమారుడు విన్ను మృతికి కారకులైనవారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, తమకు అన్యాయం చేస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.


సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు



అవగాహన కల్పిస్తున్న టౌన్ సీఐ రవి

జమ్మికుంట: మొబైల్‌కు వచ్చే అనవసర లింక్‌లు క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని, యువత అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట టౌన్ సీఐ వరగంటి రవి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో సైబర్ నేరాలు, ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అజాగ్రత్తతో బైక్ నడపడం వల్ల మీకు, అవతలి వాహనదారులకు ఇబ్బందులు ఏర్పాడుతాయని, డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీసులు, గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన



జ్ఞాపిక అందజేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

జమ్మికుంట: పట్టణంలోని మోత్కులగూడెంలో ముక్కా స్వరూప ఇటీవల మృతి చెందగా ఆమె నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన, సంస్మరణ సభ నిర్వహించారు. ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. నేత్ర, అవయవ దానం ప్రాముఖ్యతను వివరించారు. స్వరూప కుటుంబ సభ్యులు భర్త కృష్ణమూరి, కుమారుడు, కోడలు శ్రావణ్‌కుమార్ శిరీష, బంధుమిత్రులకు జ్ఞాపిక అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, సూర్యకిరణ్, బచ్చు వీరలింగం పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మానకొండూర్: మహిళలతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో పీడీ శ్రీధర్



గంగాధర: అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి

మానకొండూర్: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని డీఆర్‌డీవో పీడీ శ్రీధర్ అన్నారు. గట్టుదుద్దెనపల్లిలో శుక్రవారం సభ నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలకు పంపిస్తున్నారా అంటూ మహిళలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలో పిల్లలకు అన్నివసతులున్నాయని అన్నారు. సీడీపీవో సబితాకుమారి, ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అరుణ, మహిళ సాధికారిత జెండర్ స్పెషలిస్టు కవిత, ఏపీఎం నిరంజన్, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండలో మండల ప్రత్యేకాధికారి జయశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. పిల్లల్లో పోషకాహారం ఆవశ్యకత, సీజనల్ వ్యాధుల నివారణ, పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఎంపీవో రాజగోపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, సిబ్బంది, మహిళలు, పాల్గొన్నారు.

వీణవంక: గర్భిణులు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేకాధికారి కొంరయ్య అన్నారు. మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. పీహెచ్‌సీలో ఇచ్చే మందులతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ప్రభాకర్, వైద్యులు కీర్తన, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కిరణ్మయి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

గంగాధర: పౌష్టికాహారంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీయస్ సూపర్‌వైజర్ రమాదేవి సూచించారు. పత్తికుంటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి శ్వేత, హెల్త్ సూపర్‌వైజర్ ప్రశాంతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి నాగార్జున సందర్శించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలతో సమావేశమై ఆరోగ్యంగా ఉండేందుకు జాగ్రత్తలను వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ బషీరొద్దీన్, సూపర్‌వేజర్ స్రవంతి, సెక్రటరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: అంగన్‌వాడీ కేంద్రాల సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్‌కిరణ్ తెలిపారు. మండలంలోని వెంకట్రావుపల్లి, రామడుగులో శుక్రవారం సభ నిర్వహించారు. పిల్లలకు ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూడాలని లేని పక్షంలో పోషకాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో రాజేశ్వరీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి, అంగన్‌వాడీ టీచర్ బత్తిని ప్రేమలత, భాగ్యలత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని రేణికుంట 1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో సభలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రవీందర్ తల్లులు, గర్భిణులకు ఆరోగ్య సూత్రాలు వివరించారు. రక్తహీనత నివారణకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సేవలను తెలియజేశారు. ఎంపీడీవో విజయ్ కుమార్, హెచ్ఎం నాగభూషణం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, డాక్టర్ జువేరియా, సెక్రటరీ రమేశ్, అంగన్‌వాడీ టీచర్ స్వరూప, రజిత, ఏఎన్ఎం పద్మ, ఆశలు శ్వేత, విజయ, అరుణ, పాల్గొన్నారు. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు, ప్రత్యేకాధికారులను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమం నిర్వహించారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



సాక్షి స్పందన

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి–ఇందుర్తి గ్రామాల మధ్య బీటీరోడ్డు పనులు పునఃప్రారంభమయ్యాయి. గురువారం 'సాక్షి' కరీంనగర్ జిల్లా పేజీలో ప్రచురితమైన 'నిలిచిపోయిన పనులు...తరుచూ ప్రమాదాలు' కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం గాగిరెడ్డిపల్లి శివారు నుంచి బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో రెండు గ్రామాల ప్రజలు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు



పెట్రోల్‌బంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

శంకరపట్నం: రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు పనిచేస్తున్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని గద్దపాకలో సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిర్వీర్యమైన సహకార సంఘాలకు దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవంపోశారని, గ్రామంలో ఏర్పాటు చేసిన బంకును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో చైర్మన్ గుర్రాల తిరుపతిరెడ్డి, అడిట్ అధికారి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బసవయ్య, సంజీవరెడ్డి , మధుకర్‌రెడ్డి, డైరెక్టర్లు, సీఈఓలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



హుజూరాబాద్‌రూరల్: కందుగులలో బదిలీపై వెళ్తున్న టీచర్‌తో విద్యార్థులు

చొప్పదండి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రబియా, నాగభూషణం, రేణుక, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు రమేశ్, పవన్ కుమార్ బదిలీపై వెళ్తుండగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి, కౌన్సిలర్ జ్యోతి, ఉపాధ్యాయులు సన్మానించారు.

బ్యాంకు అధికారులకు..

పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు ఎం. అర్పిత, ఎస్. వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్తుండగా శుక్రవారం రైతులు బ్యాంకు ఆవరణలో సన్మానించారు. రైతులకు ఉత్తమ సేవలు అందించిన అధికారులను సన్మానించారు. తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, నెరుమట్ల మల్లేశం, సత్తు నర్సయ్య, ముష్కె వెంకట్‌రెడ్డి, తోట కోటేశ్, కొమురెల్లి, లక్ష్మయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.



చొప్పదండిలో ఉపాధ్యాయులకు సన్మానం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కందుగుల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం సన్మానోత్సవం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సారబుడ్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. తూపురాని నందన, మాదవరపు శారదను విద్యార్థులు, తల్లిదండ్రులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ కమిటీ చైర్ పర్సన్ రొంటాల హేమలత,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ మేడిపల్లి అనిత, రిటైర్డ్ ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



రంగాపూర్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, తదితరులు

ఇల్లందకుంట: వనమహోత్సవంలో భాగంగా ఇల్లందకుంట నుంచి చిన్నకోమిటిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కలు నాటి సంరక్షించడం వల్ల సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని అన్నారు. మానవాళి మనుగడకు వృక్షాలు ఎంతో దోహదపడుతాయని, మొక్కలు నాటుదాం..పచ్చదనాన్ని పెంచుద్దామని అన్నారు. ప్రతి ఒక్కరు హరితహారంలో భాగస్వాములు కావాలని కోరారు. జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు సరిగొమ్ముల వెంకటేశ్, పొడేటి రామస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, కందాల కొమురెల్లి పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మండలంలోని రంగాపూర్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. మానవ మనుగడ చెట్లపైనే ఆధారపడి ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరిట పెద్ద సంఖ్యలో మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడిందన్నారు.

జమ్మికుంట: మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామంలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ, ఎంపీడీవో భీమేశ్, ఎంపీవో సతీశ్‌కుమార్, ఏపీవో, పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్లమ్మ గుడి వద్ద దాదాపు రెండు వేల ఈత మొక్కలు నాటారు. ప్రత్యేకాధికారి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ... వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. గౌడ సంఘం అధ్యక్షుడు హన్మాండ్లు, ఉపాధ్యక్షుడు అశోక్ కార్యదర్శి, గౌడ కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

గోరింటాకు మహోత్సవం

చొప్పదండి: ఆషాఢ మాసం పురస్కరించుకొని మండలంలో గోరింటాకు మహోత్సవం నిర్వహించారు. వీణాధరి పాఠశాల విద్యార్థులు చేతులకు గోరింట పెట్టుకోగా, ఉపాధ్యాయులు గోరింటాకు ఆవశ్యకత వివరించారు. సాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో గోరింటాకు మహోత్సవం నిర్వహించారు. గౌరి దేవి గోరింటాకు అవతారంలో వచ్చిందని, ఆషాఢంలో గోరింటాకు పెట్టుకుంటే ఆరోగ్య సమస్యలు నశిస్తాయనేది భక్తుల విశ్వాసమని తెలిపారు. ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లావణ్య, కటకం రమాదేవి, దూస లావణ్య, పిట్టల పద్మావతి, మంద విజయ, బ్రాహ్మణపల్లి లత, దూస అరుణ, వెంగళ భారతి, దండె జమున, కావ్య, విజయలక్ష్మి, పద్మ, మంజుల, శశిరేఖ, పద్మ పాల్గొన్నారు.

✦ **ఉచిత వైద్యశిబిరం**

హుజూరాబాద్: పట్టణంలోని క్రిష్ ఆసుపత్రిలో వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన రోగులకు వైద్యులు అర్చన, స్వామిరావు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన వాసవి, వనిత క్లబ్ నిర్వాహకులను వైద్యులు అభినందించారు. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు నగునూరి శైలజ, సెక్రటరి గోలీ హిమాబిందు, ట్రెజరర్ శివనాథుని స్వప్న ఉన్నారు.

✦ **ఇసుక ట్రాక్టర్లు పట్టివేత**

జమ్మికుంట: మానేరు ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని శుక్రవారం కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు. వీణవంక మండలం పోతిరెడ్డి గ్రామానికి చెందిన మునిగాల ప్రశాంత్, తాళ్లపెల్లి శ్రీకాంత్, రామంచ పర్శరాం ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామం వద్ద పోలీసులు పట్టుకున్నారని ముగ్గురిపై కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

✦ **నోట్‌బుక్స్ పంపిణీ**



నోట్‌బుక్స్ అందిస్తున్న యాదకిషన్

మానకొండూర్: మండలంలోని అన్నారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు జ్యోతినగర్ ఆర్యవైశ్య సొసైటీ ముఖ్య సలహాదారు యాద కిషన్ తల్లిదండ్రులు యాద రాజేశం, సుభద్ర జ్ఞాపకార్థం రూ.15 వేల విలువగల నోట్ బుక్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సుదర్శనం, ఆర్యవైశ్య, అభ్యుదయ సంఘ ప్రధాన కార్యదర్శి రాచకొండ రజినీకాంత్, జాయింట్ సెక్రెటరీ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

✦ **విద్యుత్ సరఫరా బంద్**




హుజూరాబాద్: పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ ఎం. శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట, మాచనపల్లి 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో రెండో శనివారం సందర్భంగా పట్టణ, గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సురేశ్, రూరల్ ఏఈ రమేశ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిబంధనలు ఉల్లంఘన రూ. 30 వేల జరిమానా

జమ్మికుంట: నాటు సారా తయారీ, విక్రయంలో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన ఓ వ్యక్తికి తహసీల్దార్ విజయ శుక్రవారం రూ. 30 వేల జరిమానా విధించారు. ఎక్సైజ్ సీఐ మాధవిలత తెలిపిన వివరాలు.. మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన దుస్స కొమురయ్య నాటుసారా తయారీ, విక్రయంపై బైండోవర్ కేసు నమోదైంది, అనంతరం నిబంధనల ఉల్లంఘనకు పాల్పడడంతో తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా జరిమానా విధించారు. కొమురయ్య చలానా రూపంలో జరిమానాను తహసీల్దార్‌కు ఎక్సైజ్ పోలీసుల సమక్షంలో చెల్లించారు.

బోల్తాపడిన వరినాటు యంత్రం



శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్‌లో శుక్రవారం వరినాటు యంత్రం బోల్తా పడింది. గ్రామంలో చెరువుకట్ట వద్ద నుంచి వేరే ప్రదేశానికి వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ యంత్రం కింద పడి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి యంత్రాన్ని పైకిలేపి బయటికి తీశారు. తీవ్రగాయాలైన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

మాజీ సర్పంచ్ మృతి

గంగాధర: మండలంలోని కాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ చింతల మల్లేశం శుక్రవారం అనారోగ్యం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన మృతిపట్ల తాజామాజీ సర్పంచ్ వేముల దామోదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు



హుజూరాబాద్: బస్టాండ్ నుంచి జమ్మికుంట రోడ్డుకు వెళ్లే దారిలో ఆక్రమంగా వేసిన డబ్బాను శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. బస్టాండ్‌లో 36 మంది చిరువ్యాపారులు గతంలో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్‌కు వినతిపత్రాలు సమర్పించారు. జమ్మికుంట రోడ్డు నుంచి బస్టాండ్ లోపలికి వచ్చే రోడ్డును ఆక్రమించుకొని వ్యక్తి డబ్బా ఏర్పాటు చేయగా ఇబ్బందిగా మారిందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బస్టాండ్ షట్టర్ల యజమానులు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మున్సిపల్ అధికారులు డబ్బాను తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి షాపులు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్థికసాయం

గంగాధర: మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన షేక్ మహ్మద్, ముద్రకోల వెంకటేశం, తూడి అంజయ్య కుటుంబ సభ్యులకు సామాజిక కార్యకర్త తూడి లచ్చన్న అండగా నిలిచారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం , రూ.ఐదువేలు అందించారు. కార్యక్రమంలో టీఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం: ఈ నెల 26, 27 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ఫొటో ఎక్స్‌పోకి సంబంధించిన పోస్టర్‌ను మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ అనుపమ ఆవిష్కరించారు. ఫొటోగ్రాఫర్లు సిరి రవి, సంపత్, రాములు, స్వామి, చారి, వాసు, వెంకటేశ్, గెరెమియా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీ అరికట్టాలి

జమ్మికుంట: ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో పీడీఎస్‌యూ డివిజన్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా మామిడి అరవింద్ (ఇల్లందకుంట), ప్రధాన కార్యదర్శిగా ఒజ్జా శ్రీకాంత్ (జమ్మికుంట), వైస్ ప్రెసిడెంట్‌గా ఎర్ర రాజేశ్(జమ్మికుంట), జాయింట్ సెక్రెటరీగా శివకుమార్(జమ్మికుంట),కోశాధికారిగా తాళ్లపెల్లి ఆకాశ్‌ను ఎన్నుకున్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన..

పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి విష్ణు ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద నిరసన తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సిద్దు, కౌశిక్, వినిల్, నవీన్ పాల్గొన్నారు.

హుజూరాబాద్: రాష్ట్రంలోని పెండింగ్ ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాముయాదవ్ శుక్రవారం ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయని పక్షంలో ఆందోళనలు చేపడుతామన్నారు.

హుండీల లెక్కింపు

ఇల్లందకుంట: అపరభద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీల ఆదాయం శుక్రవారం లెక్కించారు. కరీంనగర్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణలో మడిపల్లి వలంటీర్లు, శ్రీరాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు 70 రోజులకు సంబంధించి హుండీలను లెక్కించారు. రూ.7,23,433 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.సుధాకర్ తెలిపారు. ఆలయ అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధరాచార్యులు, సిబ్బంది రాజయ్య, మోహన్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

సైదాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాలను స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ డీఆర్‌డీవో శ్రీధర్ సూచించారు. శుక్రవారం మండల స్త్రీ శక్తి సంతోషిమాత మండల సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఏపీఎం కుమారస్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత, సీసీలు దేవేందర్, రమేష్, ప ర్శరాములు, శ్రీనివాస్‌రెడ్డి, జమున, రంజిత్, రాజేశ్వరి, సీవో కిషోర్, ఎంఎస్‌ఏ గీతరాణి, ఎంఎస్‌టీబీ సునయన, వీవోఏలు, వీవోలున్నారు.

మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన దాతలు

- రూ.2.50 లక్షలు అందజేత

చిగురుమామిడి: మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన గాజుల రఘు క్యాన్సర్‌తో రెండు నెలల క్రితం మృతి చెందాడు. ఇదే గ్రామానికి చెందిన సుదగోని శ్రీనివాస్‌గౌడ్ వాట్సాప్ గ్రూపులో కుటుంబ దీనస్థితిని వివరించాడు. దాతల సహకారంతో రూ.2.50 లక్షలు సమకూర్చాడు. మృతుడి కూతురు చైత్ర పేరుమీద పోస్టాఫీస్‌లో రూ.1.40 లక్షలు, కుమారుడు చరణ్ పేరుమీద రూ.లక్ష ఎస్‌బీఐలో డిపాజిట్ చేశారు. శ్రీనివాస్‌గౌడ్, స్నేహితులు డిపాజిట్ పత్రాలు, మిగిలిన రూ.పదివేలను శుక్రవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈసందర్భంగా గ్రామస్తులు శ్రీనివాస్‌గౌడ్‌ను అభినందించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి పి.లక్ష్మీనరసింహమూర్తి చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. తోటి అధ్యాపకులు శుక్రవారం కళాశాలలో ఆయనను శాలువాతో సత్కరించారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ పి. రాజేందర్ పర్యవేక్షణలో కస్టమర్ ఫర్ సెప్షన్ టువర్డ్స్ డిజిటల్ బ్యాంకింగ్ ఏ సెలక్ట్ స్టడీ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ అందుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఇందిరాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

'అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించొద్దు'



అధికారులతో మాట్లాడుతున్న వరుణ్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్: వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలోని 33 కేవీ సబ్‌స్టేషన్ నుంచి ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ వరకు విద్యుత్ స్తంభాల ఏర్పాటును శుక్రవారం పరిశీలించారు. మెరుగైన విద్యుత్ సరఫరే లక్ష్యమని, అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించొద్దన్నారు. 33/1 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.